విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

ప్రతి ఎకరాకు సాగునీరందించాలి

విశాలాంధ్ర-పర్చూరు: సాగర్ నీటిని చివరి ఆయుకట్టు వరకు అందించాలని నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ కోరారు. మండలంలోని నూతలపాడు మేజర్‌ను శనివారం ఎన్ఎస్పీ అధికారులతో కలిసి పరిశీలించారు. సాగర్ నీటి పరిమాణాన్ని పెంచాలని అధికారుకు సూచించారు. ప్రతి ఎకరాకు వివక్షకు తావులేకుండా నీరందించాలని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. పణుకూరి బ్రహ్మారెడ్డి, పోలూరి శివారెడ్డి, తోకల కృష్ణమోహన్, గర్నెపూడి రవిచంద్, అడపా సుధాకరరెడ్డి, ప్రజాప్రతినిధులు, రైతులు ఉన్నారు.

సాగర్ కెనాల్ ఆమంచి పరిశీలన

విశాలాంధ్ర-యద్దనపూడి : పూనూరు వద్ద ఉన్న నూతలపాడు మైనర్ కెనాల్, నాగార్జున సాగర్ పంట కాలువలను వైయస్సార్సీపి పర్చూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఆమంచి కృష్ణమోహన్ పరిశీలించారు. అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ సంఘల అధ్యక్షుడు మేకా అక్కయ్య, వేణు, తోకల కృష్ణమోహన్, బుజ్జి, పటాన్ కాలేషావలి, బాబునాయక్, కాకోలు వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి అనీల్ చౌదరి ,గడ్డం మస్తాన్ వలి, పుట్ట అయ్యప్ప స్వామి, గన్నవరం బుడే, కారుసోల సులేమాన్," బుజ్జి బ్రదర్స్, వంకాయలపాటి భాగ్యరాజు, షేక్ సర్దార్, అడపా సుధాకర్‌రెడ్డి, రాజా నాయక్ ఎంపీటీసీలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఎస్సైకు పలువురి సన్మానం

విశాలాంధ్ర-వెలిగండ్ల : నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై పి మహేష్ కుమార్‌ను శనివారం పోలీస్ స్టేషన్‌లో చాలామంది సన్మానించారు. టీడీపీ నేత ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని వారు కోరారు. కర్నాటి భాస్కర్‌రెడ్డి, మినీగా కాశయ్య, యద్దనపూడి సాల్మన్ రాజ్, చందా బాలకాశీ రెడ్డి, మొటాటి వెంకటసుబ్బారెడ్డి, కొండు భాస్కర్‌రెడ్డి, వెన్న రమణారెడ్డి, ఆవుల మాలకొండారెడ్డి, పిన్నిక బాలకోటయ్య, కీసర రమణారెడ్డి, ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తగరం యేసు మాదిగ, గోచిపాతల రవికుమార్ మాదిగ, రావినూతల కోటయ్య మాదిగ, జేపీ రాజు మాదిగ, బద్దిపూడి ప్రభుదాస్, కుమ్మరి కుంట జైపాల్ తదితరులు ఎస్సైను సన్మానించారు. కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్‌ను వైయస్సార్ భవన్లో మర్యాదపూర్వకంగా ఎస్సైను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నాగూర్ యాదవ్, దేవ సహాయం, రామణ తిరుపతిరెడ్డి, దమ్ము కేశవులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ...

విశాలాంధ్ర-అద్దంకి ; సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమని శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య అన్నారు.పట్టణంలోని 1వ వార్డు నందు శనివారం ఆయన పర్యటిస్తూ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అబ్దిదారులకు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎల్.ఎస్తేరమ్మ, వైస్‌చైర్మన్ పద్మేష్, కమీషనర్ రవికుమార్,వార్డు కౌన్సిలర్ కొత్తగోర్ల వెంకటసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే అని ఎంపీపీ గుమ్మ పద్మజ తెలిపారు. శనివారం స్థానిక ఎంఆర్సి భవనం నందు ఎంపీడీవో నాసర్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.ఎంపీపీ ప్రసంగిస్తూ అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలియజేశారు. అలాగే ప్రభుత్వం అందించే పథకాలను లబ్ధిదారులకు అందేలా చూడాలని తెలియజేశారు. తహసీల్దార్ వేణుగోపాల్, దోర్నాల సర్పంచ్ చిత్తూరు హారిక, జడ్పీటీసి లతా బాయ్, ఎంఈఓ మస్తాన్ నాయక్, వెలుగు ఏపిఎం. దర్శనం పోలయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ భ్రమరాంకేదేవి, వ్యవసాయ అధికారి జవహర్లాల్ నాయక్, ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ల పంపిణీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : సాటి మనిషికి సహాయము చేసి, ఆదుకోవాలని క్రీస్తు సంఘం ఇవాంజలిస్ట్ డిపి యేసయ్య అన్నారు. తిమ్మాపురం గ్రామానికి చెందిన పూర్ణకంటి భూషమ్మ వెంకటయ్య దంపతులకు శనివారం అయినముక్కుల గ్రామములో క్రీస్తు సంఘం ఇవాంజలిస్టు డిపి ఏసయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కుట్టు మిషను పంపిణీ చేశారు. యేసయ్య మాట్లాడుతూ, వృత్తి నైపుణ్యముతో జీవనోపాదులు పెంచుకోవాలని ఆయన ఆకాంక్షించారు. క్రీస్తు సంఘం సువార్తికులు, సభ్యులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి బాబురెడ్డి డిమాండ్

విశాలాంధ్ర-మార్కాపురం : పీడీఎఫ్ తరపున ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డి శనివారంమార్కాపురం పట్టణంతో పాటు పెద్దారవీడు మండలంలోని పాఠశాలలు, కళాశాలలతో పాటు కస్తూరిబాగాంధీ గురుకుల విద్యాలయాల్లో విస్తృత ప్రచారాన్ని చేపట్టారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బాబురెడ్డికి ఆదరణ లభించింది. బాబురెడ్డి విజయానికి కృషి చేస్తామని ఉద్యోగ, ఉపాధ్యాయులు హామీ ఇచ్చారు. అనంతరం యుటీఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డి మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీఎం జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఎన్నో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. సీపీఎస్ రద్దు ప్రధానమైందన్నారు. సీపీఎస్ రద్దు చేసిఇన వెంటనే పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలో అధికారులు తీసుకుంటున్న నిర్ణయాలు ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టేలా ఉన్నాయన్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయి అధికారుల చిన్నపాటి తప్పులకు ఎలాంటి విచారణ లేకుండా సస్పెండ్ చేయడమేంటన్నారు. ఓ విధంగా ఉపాధ్యాయులకు టార్చర్ పెడుతున్నారన్నారు. బడిలో ప్రశాంతంగా చదువులు చెప్పేలా పరిస్థితి లేదన్నారు. ఆన్‌లైన్ అంటూ అనేక రకాల పనులతో చదవువులకు భంగం కలుగుతుందన్నారు. ఉపాధ్యాయులకు ఒకటి లేదా రెండు పదోన్నతులు మాత్రమే వస్తాయన్నారు. పదోన్నతుల స్థానంలో అదనపు జీతాలతో పనిచేయించాలనుకోవడం సరికాదన్నారు. వెంటనే పదోన్నతుల పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులపై ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఇబ్బంది పెట్టే పద్ధతులకు స్వస్తి పలకాలని విజ్ఞప్తి చేశారు. 2023 జులై 1 నాటికి 12వ పీఆర్సీ అమలు కోసం కమిటీని నియమించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఒద్దుల వెంకట వీరారెడ్డి, బి శ్రీరాములు, వెన్నా వెంకటరెడ్డి, పి ప్రభాకర్, కె ఎర్రయ్య, దండా వెంకటరెడ్డి తదితరులు పున్నారు.

చెంచయ్య సేవలు మరువలేనివి

వర్ధంతి సభలో నేతల ఘన నివాళి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద శనివారం కామ్రేడ్ రావులపల్లి చెంచయ్య వర్ధంతి వేడుకలను పార్టీ మండల కార్యదర్శి బాణాల రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత చెంచయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ చెంచయ్య సేవలు మరువలేనివని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ సాయుధ పోరాటం అయనపాత్ర మరువలేనిది అన్నారు. పూల సుబ్బయ్య ఎమ్మెల్యే అయిన సమయంలో ఆయనకు ప్రధాన అనుచరుడిగా చెంచయ్య వున్నారని అన్నారు. ఎన్నికలలో తనదైన పాత్రను పోషించి సీపీఐ పార్టీ లో కీలకమైన వ్యక్తిగా వ్యవహరించారన్నారు. రావులపల్లి చెంచయ్యది త్రిపురాంతకం మండలంలోని ముడివేముల గ్రామం కావడం విశేషం. అయన తమకు ఎంతగానో వెనుకనుండి అనేకమైన సలహాలు, సూచనలు ఇచ్చిన మహోన్నత వ్యక్తి చెంచయ్య అని శ్రీనివాస్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ నెంబర్ నాయెం భేగ్, నాగేశ్వరావు, తిరిపాలు, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ ప్రజాసేవకుడు

విశాలాంధ్ర-యర్ర గొండపాలెం : సీపీఐ నేత రావులపల్లి చెంచయ్య సేవలు మరువలేనివని ఆ పార్టీ నాయకులు చెన్నయ్య అన్నారు. స్థానిక కార్యాలయం లో శని వారం చెంచయ్య 16వ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల కార్యదర్శి కె.గురవయ్య అధ్యక్షతన జరిగిన సభలో చెన్నయ్య మాట్లాడుతూ, చెంచయ్య భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికీ వామపక్ష ఉద్యమాల పట్ల ఆకర్షితులై సీపీఐలో చేరి సుదీర్ఘకాలంపాటు నిస్వార్థంతో ప్రజాసేవలో పునీతులయ్యారని అన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ గౌడ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని 14 రైతు భరోసా కేంద్రాలు, రెండు సొసైటీల ద్వారా ధాన్యం కొనుగోలుకు సన్నద్ధం చేసినట్లు మండల వ్యవసాయ అధికారి బి ప్రసాదరావు అన్నారు. తాళ్లూరులోని రైతు భరోసా కేంద్రంలో శనివారం విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్క రైతు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోకుండా అన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ కొనసాగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను పాటించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతులు గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా తక్షణమే సమాచారం అందించి ధాన్యం అమ్మకాలకు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ సహాయకులు, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రసన్నాంజనేయుడికి పూజలు

విశాలాంధ్ర-అద్దంకి ; ప్రసిద్ధి పుణ్యక్షేత్రం సింగరకొండ శ్రీప్రసన్నాంజనేయస్వామిని హైకోర్టు జడ్జి అద్దంకి మండలం తిమ్మాయపాలెంకు చెందిన అడుసుమల్లి రవీంద్రబాబు దంపతులు శనివారం దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితులు జడ్జి దంపతులకు ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు. దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ కోట శ్రీనివాసకుమార్ జడ్జి దంపతులకు ప్రసన్నాంజనేయస్వామి చిత్రపటాన్ని అందజేశారు.

గ్రావెల్ తవ్వకాలు ఆపండి
గ్రామస్తుల వేడుకోలు

విశాలాంధ్ర-మార్టూరు : మండలంలోని కోలలపూడి గ్రామం కాలుష్య కోరల్లో చిక్కుకుంది. గ్రామంలోని ఇళ్లన్నీ దుమ్ము ధూళితో నిండిపోయాయి. నీళ్లన్ని కలుషితమయ్యాయి. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు గ్రావెల్ కొండ త్రవకాన్ని ఆపాలంటూ రోడ్డుపై ధర్నాకు దిగారు. ఫ్లెక్సీలు చేతపట్టి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పచ్చగా ఉండే కొండను తవ్వి గ్రామాన్ని సర్వనాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పశువులకు మేత లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. గుంట్లో పడి పదుల సంఖ్యలో పశువులు, మేకలు చనిపోయాయని వాపోయారు. పంచ్చగా ఉండాల్సిన గ్రామం స్వార్ధ రాజకీయాలకు బలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. గుత్తేదారులు తమ పరిధిని దాటి అక్రమంగా తవ్వకాలు జరుపుతున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర-కనిగిరి : మండలంలోని కార్తీకపురం గ్రామంలో టాటా ఏసీ వాహనం ఢీకొని మృతి చెందిన కాకు చెంచయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ కనిగిరి ఏరియా ఆసుపత్రి నందు శనివారం పరామర్శించారు. కాకు చెంచయ్య మృతదేహం వద్ద ఎమ్మెల్యే బుర్ర నివాళులర్పించారు. కార్తీకపురం గ్రామంలో రోడ్డు పక్కన నిలుచుని ఉన్న చెంచయ్యను నెల్లూరు నుంచి దర్శి వైపు వస్తున్న టాటా ఏసీ వాహనం డీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. తాళ్లూరు ఉపసర్పంచ్ మూలే మాలకొండారెడ్డి, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు సంఘ సుబ్బారెడ్డి పరామర్శించిన వారిలో ఉన్నారు.

జై జవాన్ సేవ ఫౌండేషన్ సాయం

విశాలాంధ్ర-అర్ధవీడు : మండలంలోని చిన్న కందుకూరు నివాసి వల్లెల వెంకటరామిరెడ్డికి జైజవాన్ సేవ ఫౌండేషన్ శనివారం ఆర్థిక సాయం చేసింది. వెంకటరామిరెడ్డి తీవ్రమైన వ్యాధితో బాధపడు తున్నారు. ఆపరేషన్ చేసేందుకు రు.30 లక్షలకు పైగా ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు. దీనితో స్థానికుడు సింగిరెడ్డి రమణారెడ్డి ద్వారా తెలుసుకున్న జవాన్ ఫౌండేషన్, వేమనరెడ్డి ఫౌండేషన్ బాధితుడికి రూ. 70 వేలు ఆర్థిక సాయం చేసింది. ఫౌండేషన్ చైర్మన్ బి.యస్.రెడ్డి, వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, శింగ రెడ్డి రమణారెడ్డి, విలేజ్ ఫోర్స్ టీం అధ్యక్షుడు శశి కుమార్‌రెడ్డి, సభ్యుడు సుభాని పాల్గొన్నారు. వీరికి మండల మాజీ సైనికుల అధ్యక్షులు కార్యదర్శి షేక్ దాక్టర్ మౌలాలి షేక్ మహబూబ్ బాషా మాజీ సైనికులు కృతజ్ఞతలు తెలిపారు.

ఉగాదికి గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-జెపంగులూరు : ఉగాది నాటికి జగనన్న కాలనీలలో 100 శాతం గృహ నిర్మాణాలు పూర్తి చెయ్యాలి అని మండల ప్రత్యేక అధికారి హౌసింగ్ పీడి జె.వి.ఎస్.ఆర్.సి ప్రసాద్ అన్నారు. ముప్పవరంలో జగనన్న లేఅవుట్‌ను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు లక్షల గృహాలు, జిల్లాలో 10,500 గృహాలు ,మండలంలో 347 గృహాలు ఉగాది నాటికి పూర్తి చేయాలని అన్నారు. ఎంపీడీవో ఎంవి రమణమూర్తి, హౌసింగ్ జేఈ కిషోర్, ఏపీవో జ్యోతుల ప్రసాద్, ఏపీఓ లక్ష్మీదేవి, సాంబశివరావు, ఎంపీటీసీ గంగాధర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : ఎస్సీ, ఎస్టీ రైతులు ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి పథకాలను వినియోగించుకోవాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అన్నారు. దారంవారిపాలెం గ్రామంలో శనివారం ఎస్సీ, ఎస్టీ రైతులు, కౌలు రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. రైతులు తప్పనిసరిగా ఈక్రాప్ నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు. సీసీఆర్సి ఉన్న కౌలురైతులకు అన్ని రకాల ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకోవచ్చని తెలిపారు. భీమా మిత్ర గ్రామైక్య సంఘ అధ్యక్షురాలు ఆబోతు వెంగమ్మ, ముండ్లమూరు కమ్యూనిటీ మొబిలైజర్ గోపన బోయిన వెంకట్రావు, కాల్వ సువర్ణ, రోశయ్య, దాసు తదితరులు పాల్గొన్నారు.

నాడు- నేడు పనుల పరిశీలన

విశాలాంధ్ర-దొన కొండ: మండలంలోని ఇండ్లచెరువు, రాగమక్కపల్లి గ్రామాల్లో నిర్మాణ దశలోని అదనపు తరగతి గదులను నాడు నేడు ప్రత్యేకాధికారి డీఈ రంగారావు శనివారం పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను చూసి ప్రతిపాదనల్లో పేర్కొన్న విధంగానే పనులు జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. పనులు వేగవంతంగా చేపట్టాలని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అవకతవకలకు ఎంత మాత్రం తావు లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. చైతన్య, అసిస్టెంట్ ఇంజనీర్ రామాంజనేయులు ఉన్నారు.

దేవకికి రుద్రమాల బహూకరణ

విశాలాంధ్ర-కనిగిరి : అవదూత దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామి సహస్ర చంద్రదర్శన మహోత్సవ ప్రయుక్తముగా మైసూరు దత్త పీఠంచే అతి రుద్ర యాగం శైవ క్షేత్రం శ్రీశైలంలోని తెలుగు విశ్వ విద్యాలయంలో నిర్వహించిన దైవ కార్యానికి దేశం మూమూలలు నుండి భక్తులు, స్వామి వారి శిష్యులు వేల సంఖ్యలో పాల్గొన్నారు. వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లుని గణపతి సచ్చిదానంద స్వామి ఆశీర్వదించి రుద్రాక్ష మాలను బహుకరించారు. దేవకి మాట్లాడుతూ అతిరుద్ర యాగం లోపాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. వైవి చంద్ర శేఖర్, మురళీక్రిష్ణ, రమేష్, డాక్టర్ స్రవంతి, అంగుళూరి చెంచులు, రావూరి శర్మ,జనార్ధన్, శ్రీధర్, సాయి, సుబ్బు పాల్గొన్నారు.

ఘనంగా గానాల రామ్మూర్తి జయంతి

విశాలాంధ్ర-జె.పంగు లూరు : పంగులూరు మండల విశ్వబ్రాహ్మణ సేవా సంఘ ఆధ్వర్యంలో స్వర్గీయ బ్రహ్మశ్రీ గానాల రామమూర్తి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బాపట్ల విశ్వబ్రాహ్మణ సంఘ ప్రధాన కార్యదర్శి వెంకటాపురం ఆచారి, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి రవిచంద్ర ఆచారి, గానాల రామమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విశ్వబ్రాహ్మణులకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. అనంతరం స్థానిక వృద్ధుల ఆశ్రమంలో వ ృద్ధులకు పండ్లు, బ్రెడ్డు, బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. సంఘ అధ్యక్షులు టి రామకృష్ణ, సలహాదారులు మేడూరి శివప్రసాద్, ఉత్సవ కమిటీ చైర్మన్ మురికిపూడి ఓంకార్ శర్మ, సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ టి నాగేంద్ర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కొండముది ఆంజనేయులు, కోశాధికారి కోటపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ముప్పవరం గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘ కార్యవర్గం ఆధ్వర్యంలో గానాల రామ్మూర్తికి నివాళులర్పించారు. 300 మంది విద్యార్థులకు, గ్రామస్తులకు పులిహోర పంపిణీ చేశారు. మచ్చ అనంత చారి, పూసపాటి సాంబశివరావు,మచ్చా వెంకటేశ్వర్లు,పాలపూడి సురేష్ బాబు, సిద్ధి వెంకట సుబ్బారావు, మచ్చా చిరంజీవి,ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మచ్చా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

28 రాష్ట్రాలను చుట్టిరావడమే లక్ష్యం
సైకిల్ సాహస యాత్రికుడు ధీరజ్ గుప్త

విశాలాంధ్ర-మార్కాపురం : అంటరానితనాన్ని నిర్మూలించాలని, మత సామరస్యాన్ని కాపాడాలని, జాతీయవాదాన్ని పెంపొందించాలని, భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనంగా భారత్ ప్రజలు కలసి మెలసి మెలగాలని కోరుతూ దేశ సరిహద్దు రాష్ట్రమైన పంజాబ్ చెందిన యువకుడు ధీరజ్ గుప్త చేపట్టిన సైకిల్ సాహస యాత్ర శనివారం మార్కాపురంకు చేరింది. ఈ సందర్భంగా స్థానిక రీడింగ్ రూమ్ ఆడిటోరియంలో యువకుడి నిలయం కమిటీ ప్రతినిధులు సైకిల్ యాత్రునికి పూల మాల వేసి ఘనంగా స్వాగతం పలికి అనంతరం సన్మానించారు. ధీరజ్ మాట్లాడుతూ అంటరానితనాన్ని నిర్మూలించాలని, దేశ సమైక్యత సమగ్రతలకు కాపాడాలని, మత సామరస్యాన్ని పెంపొందించాలని కోరుతూ తాను పంజాబ్ నుండి కన్యాకుమారి వరకు సైకిల్ పై యాత్ర చేస్తున్నానని తెలిపారు. యాత్ర ప్రారంభించి 14 మసాల 11 రోజులు పూర్తి అయ్యాయాని తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై ఎల్ సంపత్ కుమార్ అన్నారు. ముండ్లమూరులో శనివారం రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్, కారు డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మద్యం తాగా వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలుకెళ్లడం తప్పదన్నారు. అతివేగం ప్రమాదకరమన్నారు. కానిస్టేబుళ్లు మహేష్, మరియబాబు, ఏసుబాబు, ప్రేమానిది తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోలీసులు బాధ్యతగా పనిచేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామ సచివాలయాలలో పనిచేస్తున్న మహిళా పోలీసులు బాధ్యతగా పనిచేయాలని ఎస్సై ఎల్ సంపత్ కుమార్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో మహిళా పోలీసులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో అల్లర్లకు పాల్పడిన వారిని గుర్తించి వారిపై నిఘా పెంచాలన్నారు. గుట్కా బెల్ట్ షాపుల అమ్మకాలపై ప్రజలను చైతన్యవంతులుగా చేయాలన్నారు. దొంగతనాలు జరగకుండా చూడాలన్నారు. కానిస్టేబుళ్లు ప్రేమానిధి, మరియబాబు, ఏసుబాబు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. కావలి నియోజకవర్గ సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్టంగా చేయడంతో క్రియాశలకంగా ఉండే విధంగా అందరం కలిసి కష్టపడి పని చేయాలన్నారు. గృహసారథులు, కన్వీనర్స్ అందరూ కలిసి ప్రతి సంక్షేమాన్ని పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లేందుకు కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చందాలంటే 2024లో తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్సీపీ రీజినల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసులురెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, కావలి శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి , గృహ సారధులు, గ్రామ సచివాలయాల కన్వీనర్స్, జెసీఎస్ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహుడి సేవలో ఉగ్ర

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసిం హారెడ్డి శనివారం మర్రిపూడిలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సానికొమ్ము తిరుపతిరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, దేవిరెడ్డి రాజారెడ్డి, ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నవరత్నాలతో నిరుపేదల జీవితాల్లో వెలుగు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : నవరత్నాలతో నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపిన ఘనత సీఎం జగన్‌దే అని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. దోర్నాల్లో శనివారం మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. మంత్రి కుమారుడు విశాల్ , గంట గురువారెడ్డి, షేక్ అబ్దుల్ మజీద్, మల్లారెడ్డి, గు మ్మ పద్మజ,చిత్తూరు హారిక, లతా బాయ్, సాయి కుమార్, ఏ వేణుగోపాలరావు, భ్రమరాంబకిదేవి, ఎంఈఓ మస్తాన్ నాయక్, ఏపిఎం దర్శనం పోలయ్య, ఏపీవో అన్నపూర్ణ, కార్యదర్శి మోహన్‌రావు, వ్యవసాయ అధికారి జవహర్లాల్ నాయక్, హౌసింగ్ ఏఈ, బి శివశంకర్ ‍దితరులు పాల్గొన్నారు.

ప్రీ స్కూల్ పిల్లలకు బ్యాగులు, పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-కురిసేడు : మానవత్వంతో సాటి మనిషికి ఎలాంటి సాయం చేయడానికి అయినా ఆస్తులు అవసరం లేదని మానవత్వం ఉంటే చాలు అని నిరూపించుకున్న వ్యక్తులు ఎందరో ఉంటారు అలాంటి వారిలో కురిచేడు గ్రామంలో మానవత్వం చాటుకున్న షేక్ సైదా ఇతను. రాష్ట్ర మత్స్యకారుల సంఘం అధ్యక్ష సలహాదారుడుగా ఉన్నాడు. వైఎస్ఆర్ పార్టీలో కీలక పాత్ర పోషిస్తూ దర్శి నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ కు ముఖ్య అనుసరుడుగా ఉంటూ పరికి చేతనైనంతలో ప్రజలకు సేవ చేస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో మండలంలోని కొత్త కల్లూరు కల్లూరు వన్‌లో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ స్కూల్ పిల్లలకు 20 బ్యాగులు నోట్ బుక్స్ 5 లీటర్లు పప్పు కుక్కర్ పిల్లలకు స్నాక్స్ పంచిపెట్టారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభాషిణి, పిల్లల తల్లులు మహిళ పోలీస్ శ్రావణి ఏఎన్ఎం హరిత వాడి వర్కర్లు ఎన్ కవితా రాణి కె నాగజ్యోతి ఆశా వర్కర్లు వాలంటీర్లు పాల్గొన్నారు.

హద్దురాళ్ల పరిశీలన

విశాలాంధ్ర-మద్దిపాడు : రీ సర్వే భూముల్లో హద్దు రాళ్లను త్వరితగతిన ఏర్పాటు చేయాలని మండల సర్వే అధికారులను జిల్లా ఏడి షేక్ గౌస్ భాష ఆదేశించారు. శనివారం వెల్లంపల్లి రెవెన్యూ గ్రామంలో రీ సర్వే చేసినటువంటి భూముల వద్ద ఏర్పాటు చేసిన హద్దు రాళ్ళను ఆయన పరిశీలించి సర్వే అధికారులకు సూచనలు నిచ్చారు. అనంతరం హద్దురాళ్ళు సప్లై చేస్తున్న గ్రోత్ సెంటర్‌లోనే గ్రానైట్ ఫ్యాక్టరీలను సందర్శించి అక్కడ చేపడుతున్న సర్వే హద్దురాళ్ళు కొలతలను ఆయన పరిశీలించారు. వీరి వెంట డిఐఓఎస్ శ్రీనివాసరావు, మండల రీ సర్వే ఇంచార్జ్ బాబురావు, వీఆర్వో అరుణ, సచివాలయం సర్వేయర్ శ్రీనివాసరావు రీ సర్వే టోన్స్ ప్లాంటేషన్ పర్యవేక్షకులు సుశీల్ రావ్ తదితరులు ఉన్నారు.

అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : ప్రభుత్వ అధికారులు అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాస్తూ పేదల నివేశనస్థలాలపై ఇబ్బందులు పెడుతున్నారని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు దుంపా కోటిరెడ్డి శనివారం రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావును కలిసి సమస్యలపై విన్నవించుకున్నారు. జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ పేదల ఇంటి నివేశన స్థలాలు మంజూరుకు సంబంధించిన ఆర్డర్ కాపీని కూడా పట్టించుకోకుండా ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి అధికారులపై వెంటనే తగు చెర్యలు తీసుకోవలసిందిగా కోరటం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బాలినేని కళ్యాణ్‌రెడ్డి మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు పాలేటి మురళి, పిగుడిపాడు గ్రామధ్యక్షులు బాలినేని చెంచిరెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని వాలిచర్ల గ్రామం నందు శనివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామపార్టీ అధ్యక్షులు ఆళ్ల బసవయ్య అధ్యక్షతన ఇదేం ఖర్మ అనే ప్రోగ్రాంని ప్రారంభించారు. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలన అంతం కావాలంటే ప్రజల్లో చైతన్యం తిరుగుబాటు రావాలని ఆయన అన్నారు. దేవి రెడ్డి రఘునాథ కాశిరెడ్డి, మువ్వా రంగసాయి యాదవ్, గాయం రామిరెడ్డి, సూరపురెడ్డి గోపాలరెడ్డి, కోటపాటి శేషయ్య, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి కూరాకు బాల నారాయణ యాదవ్, చీకటి వెంకట సుబ్బయ్య,పెంచికల రామకృష్ణ, శశికాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ప్రకాశం జిల్లా

బాధితులకు అండగా ఉంటా

విశాలాంధ్ర-పెద్దారవీడు : బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడ్డ వారిని శనివారం ఆయన పరామర్శించారు. శివపురం గ్రామానికి చెందిన మెట్టు భాస్కర్‌రెడ్డి కుమారులు ఇటీవల కాలంలో దొనకొండ దగ్గర జరిగిన ఒక యాక్సిడెంట్‌లో ఒక కుమారుడు చనిపోగా మరో కుమారుడు తీవ్ర గాయాలతో హాస్పటల్ చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న మంత్రి సురేష్ ఆ బాలుని పరామర్శించారు. అనంతరం ఎస్ కొత్తపల్లి గ్రామ సర్పంచి వెన్న శివ కృష్ణారెడ్డి తండ్రి వెన్న సుబ్బారెడ్డి దేవరాజు గట్టు దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై రెండు నెలలు ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన వెన్న సుబ్బారెడ్డిని పరామర్శించి వారి కుటుంబానికి మంత్రి మనోధైర్యాన్ని నింపారు. దేవరాజు గట్టు సెంటర్లో బైక్ పై వెళు తున్న కందుకూరి రంగారావును ఆటో ఢీకొని తీవ్ర గాయాలు అవగా వారిని కూడా మంత్రి పరామర్శించారు. ఏరువా చలమారెడ్డి, బెజవాడ పెద్ద గురవయ్య, తోకల అవులయ్య,రామాంజనేయులు, గుద్దేపోగు రమేష్ ఆయన వెంట ఉన్నారు.

కిరాణా షాపు దగ్ధం

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని విప్పగుంటలో కిరాణా షాపు దగ్ధ మైంది. షాప్ యజమాని పోలీస్ స్టేషన్ ఎస్ఐ డి రాజారావుకు ఫిర్యాదు చేయగా ఆయన సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేశాడు.

సమన్వయంతో పనిచేయాలి

విశాలాంధ్ర-కనిగిరి : వాలంటీర్లు , పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందజేయాలని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. మండల పరిధిలోని గ్రామ సచివాలయ వాలంటీర్ల, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం రెండో రోజు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. ఎంపీపీ దంతులూరి ప్రకాశం , జెడ్‌పిటిసి మడతల కస్తూరి రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించారు. ప్రజలకు అధికారులు జవాబుదారీ తరంగా ఉండాలన్నారు. రహమత్ బాష పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు ప్రశంసలు

విశాలాంధ్ర-కంభం : స్థానిక బోర్డ్ స్కూల్లో శనివారం ప్రతిభగల విద్యార్థులను ప్రశంసించారు. సమ్మేటివ్ అసెస్మెంట్-1లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రశంసల వర్షం కురిపించారు. విద్యార్థులతో కలిసి సెల్ఫీ ఫోటోలను తీసుకుని వారి తల్లిదండ్రులకు వాట్సప్ ద్వారా సందేశాలను పంపించి అభినందించారు. ప్రధానోపాధ్యాయుడు వరికుంట్ల.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఉత్సాహంగా గడిపేందుకు ప్రత్యేక ప్రణాళికలను రూపొందించినట్లు తెలిపారు. అందులో భాగంగా పరీక్షలలో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రశంసించడంతోబాటు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గఫూర్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఖాజీగా అబ్దుల్ కరీం పదవి పొడిగింపు

విశాలాంధ్ర,శింగరాయకొండ: ఉమ్మడి ప్రకాశం జిల్లాలోన శింగరాయకొండ, ఉలవపాడు మండలాలకు సంబంధించి ఖాజీగా షేక్ అబ్దుల్ కరీంను కొనసాగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆయన ఈపదవిలో మూడేళ్ళు కొనసాగుతారు.గతంలో రెండుసార్లు ఈపదవిలో అబ్దుల్ కరీం పనిచేశారు.

రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం

విశాలాంధ్ర,శింగరాయకొండ: వాహనం నడిపే సమయంలో మానవతప్పిదాలు లేకుండా జాగ్రత్త పడితే రోడ్డు ప్రమాదాలు సగానికి పైగా తగ్గిపోతాయని, వాహనం నడిపే సమయంలో నియమ నిబంధనలు తప్పకుండా పాటించడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని ప్రాంతీయరవాణా ఇన్‌స్పెక్టర్ కిరణ్ ప్రభాకర్ పేర్కొన్నారు. స్థానిక గీతం జూనియర్ కాలేజీలో జరిగిన 34వ జాతీయరోడ్డు భద్రతా వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వాహనాలు నడిపే విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో రవాణా అధికారులు రామచంద్ర, జయప్రకాష్, అమృతకళాశాల ప్రిన్సిపాల్ రాజారావు, పరిపాలనాధికారి రవికుమార్, రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

విశాలాంధ్ర,శింగరాయకొండ: బాధిత కుటుంబసభ్యులను ఎమ్మెల్యే బాలవీరాంజనేయస్వామి పరామర్శించారు. రాములమ్మ కాలనీలో నివాసం ఉంటున్న కుర్రావాసు తండ్రి కుర్రాలక్ష్మీనారాయణమృతిచెందిన కారణంగా వారి గృహానికి వెళ్ళి ఆకుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష్మీనారాయణకు ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. అనంతరం మూలగుంటపాడులోని పొనుగోటివారిపాలెంలో టిడిపికి చెందిన రేణుమాల ఇశ్రాయిల్ శివైక్యం చెందారు. ఆపార్దివదేహానికి కూడా స్వామి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో కూనపురెడ్డి సుబ్బారావు, సందాని భాషా, మిడసల బ్రహ్మయ్య, ఇమ్మడిశెట్టి రామారావు తదితరులు పాల్గొన్నారు.

విజయలక్ష్మి మృతదేహానికి నివాళి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలం మన్నంవారిపాలెం మాజీ వార్డు నెంబర్ , టీడీపీ సీనియర్ నాయకులు అద్దేపల్లి కోటంరాజు సతిమణి విజయలక్ష్మి (65) అనారోగ్యముతో బాధపడుతూ తననివాసం వద్ద శనివారం మృతి చెందింది మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి సంతాప ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మద్దినేని హరిబాబు, రంప తోటి అంకారావు, బొమ్మినేని సుబ్బారావు, శేషంరాజు చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, నలగట్ల సుబ్బారావు ఉన్నారు.

లోకకల్యాణార్థం గాయత్రి మాత యజ్ఞం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆవరణమునందు వెలసివున్న శ్రీ గాయిత్రీ మాత యజ్ఞం లోక కళ్యాణార్థం అమావాస్య సందర్భంగా నిర్వహించారు. గాయిత్రి మాత యజ్ఞంలో పాల్గొన్న లాయర్ అంజనీ కుమార్ మాట్లాడుతూ వేదమూర్తి తపోనిష్ఠ యుగదృష్ట పండిత శ్రీరామచర్మ ఆచార్య 1911 సెప్టెంబర్ 20వ తేదీన ఆగ్రాజిల్లా ఆవలిఖెడ్ గ్రామంలో జన్మించినారు. ఆయనకు తొమ్మిదవ ఏట ఉపనయనం జరిగినది. 15 ఏట ఆయన గురువుగారు ఆయనకు ప్రత్యక్షమై రోజు 8వేల గాయత్రి సంవత్సరానికి 24 లక్షల చొప్పున 24 సంవత్సరాలు జపం చేసినటువంటి గొప్ప మహనీయులు పండిత శ్రీరామ శర్మ ఆచారి 1957లో గాయత్రి పరివార్ సమస్త స్థాపించి జాతి మత కుల లింగ బేధాలు లేకుండా అందరూ గాయత్రి మంత్ర జపం చేయవచ్చు అని తెలియజేశారు ఈరోజు మనం చూస్తున్నటువంటి యజ్ఞాలు కూడా ఆ పండిత శ్రీరామ చర్మవల్లనే జరుగుతున్నాయని లాయర్ తెలియజేశారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు, విశ్రాంత ఆర్మీ ఉద్యోగి పాపిరెడ్డి లింగారెడ్డి, అంజనీ కుమారు, భవనం రాజేశ్వరి ,పూనూరు విజయమ్మ, భవాని పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర-పామూరు : జగనన్న కాలనీ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌డి మౌలాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక గుజ్జుల ఎలమందరెడ్డి భవన్‌లో శనివారం సీపీఐ పోరుబాట వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మౌలాలి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న 1,80,000 కేవలం బేస్మెంట్‌కే సరిపోతుందన్నారు. సిమెంటు, ఇసుక స్టీలు, కంకర ధరలు పెరగడంతో ప్రభుత్వం ఇస్తున్నది ఏమాత్రం చాలడం లేదన్నారు. పార్టీ మండల కార్యదర్శి ప్రభాకర్ మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీ వరకు లబ్ధిదారుల సంతకాలు సేకరించడం జరుగుతుందన్నారు. 30న నియోజకవర్గ కేంద్రాల్లో బాధితులతో రౌండ్ టేబుల్ సమావేశాలు, ఫిబ్రవరి 6న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 22న విజయవాడలో పెద్ద ఎత్తున జగనన్న లబ్ధిదారులతో ధర్నా జరుగుతుందని, ఈ ధర్నాకు బాధితులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కనిగిరి నియోజకవర్గం సహాయ కార్యదర్శి సుబ్బారావు మండల సహాయ కార్యదర్శులు ఆర్ సూరిబాబు, పి మస్తాన్రావు,ప్రసాదు, రఘునాథరెడ్డి ఏఐటీయూసీ నాయకులు వెంకటరెడ్డి, అబ్బిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ సందర్శన

విశాలాంధ్ర-త్రిపురాంతకం : మండల కేంద్రంలోని జగనన్న కాలనీని సీపీఐ బృందం శనివారం సందర్శించింది. లబ్ధిదారులను ంచి సమస్యలను అడిగితెలుసుకున్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ, లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం పెంచాలని అన్నారు. మాట తప్పను మడమ తిప్పను అన్న జగన్ మోహనరెడ్డి పేద ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు అన్నారు. చిత్త శుద్ధి వుంటే ప్రజలకు మెలుచేసి ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. సీపీఐ మండల కార్యదర్శి రామయ్య, కోఆప్షన్ నెంబర్ నయీమ్ బేఘ్, నాగేశ్వరావు, తిరిపాలు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-చీరాల : ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాను ఈ నెల 23తో ముగియనున్నదనీ, రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ సమావేశం జరిపి ఆర్డినెన్స్ ద్వారా సబ్ ప్లాన్ చట్టాన్ని మరల పునరుద్దించాలని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్రా మాల్యాద్రి అన్నారు. శనివారం స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అనే అంశం పై కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బలహీనవర్గాల నాయకుడు గోసాల ఆశీర్వాదం అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మాల్యాద్రి మాట్లాడుతూ, 2013 లో అమలులోకి వచ్చిన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ఎస్సీ ఎస్టీలకు అనుకున్నంత దిశగా ఉపయోగ పడలేకపోయిందని అన్నారు. రాష్ట్ర కేవీపీఎస్ కమిటీ సభ్యులు లింగం జయరాజు మోహన్ కుమార్ ధర్మ, గుమ్మడి ఏసురత్నం, శివరామప్రసాద్, లక్ష్మీ నరసయ్య, భాస్కరరావు, రవికుమార్, సురేష్, సిఐటియు నాయకులు నల్లతోటి బాబురావు, పి కొండయ్య, శీలం రవికుమార్ , కే మార్కు, ఎస్‌కే జిలాని, కట్ట రాజ్ వినయ్‌కుమార్,నలతోటి బాబురావు, గాదే హరిహరరావు, సింహాద్రి, ఎలమందరెడ్డి, గోసాల సుధాకర్, ఊటుకూరు వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

ఆటలతో ఆనందం

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఆటలు ఆనందాన్ని కలిగిస్తాయని తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం మొగల్లూరు గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ నాయకులు సహకారంతో తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు క్రికెట్ టోర్నమెంట్లో ప్రైజ్‌ల పంపిణీ కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి, యద్దనపూడి సాల్మన్‌రాజ్, పల్నాటి బాల కోటిరెడ్డి, ఆవుల మాలకొండారెడ్డి, బైసాని సుబ్రహ్మణ్యం, మొపూరి కోటేశ్వరరావు, చింతగుంట్ల నరేంద్ర, సిద్దయ్య, కొండయ్య, మీనిగ కాశయ్య, కీసరి రమణారెడ్డి, మోటాటి సుబ్బారెడ్డి, సుబ్రహ్మణ్యం, కర్నాటి వెంకటేశ్వర్‌రెడ్డి, నాయుడు పాల్గొన్నారు.

సీసీ రోడ్లతో గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాల్లో మౌలిక వసతులతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చని ఎంపీడీవో కే కుసుమకుమారి అన్నారు. మండలంలోని పోలవరం గ్రామంలో జరుగుతున్న సిసి రోడ్లను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సిసి రోడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇటీవల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమంలో గ్రామాలలోని సమస్యలను గ్రామస్తులు దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణు గోపాల్ దృష్టికి తీసుకు వెళ్ళగా స్పందించిన ఎమ్మెల్యే 20 లక్షలు రూపాయల నిధులు మంజూరు చేయించారు. దీంతో సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మానందరెడ్డి, జడ్పిటిసి తాతపూడి మోజేష్ రత్నం రాజు, మండల వైసీపీ సీనియర్ నాయకులు నెమలిదిన్నె సుబ్బారెడ్డి (మాజీ సైనికుడు) ముతికేపల్లి కృష్ణారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాజా రాజకీయ పోకడలపై చర్చ

మాజీ మంత్రి కాశిరెడ్డిని కలిసిన సాన రమణారెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డిని కనిగిరిలోని ఆయన నివాసంలో శనివారం కనిగిరి నియోజకవర్గం వైసీపీ నాయకులు సాన రమణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఇద్దరికి గతంలో పరిచయాలు ఉండడంతో ఒకరి కొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

కనిగిరి నియోజకవర్గంలో ప్రస్తుతం నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించుకున్నట్లు సమాచారం. ఆయన వెంట ముళ్లంగి రవింద్రరెడ్డి ఉన్నారు.

వేమన పద్యంతో దుష్ట విలువలు ధ్వంసం

విశాలాంధ్ర-ఒంగోలు : సమాజంలో నెలకొని వున్న దుష్ట విలువల్ని ధ్వంసం చేసిన ప్రజా కవి యోగి వేమన అని విశ్రాంత ఆర్జెడి తాటిపర్తి గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. తన పద్యాలు ద్వారా మహోన్నత మానవీయ విలువలను వేమన చాటారని అన్నారు. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ వేమన ని ఇప్పటి తరానికి గురుతరం చేసేందుకు వెయ్యి మందితో వేమన పద్యం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. జానుడి సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఒంగోలు వారి సంయుక్త ఆధ్వర్యంలో 1000 మందితో వేమన పద్యం కార్యక్రమం శనివారం ఒంగోలు సెయింట్ తెరిస్సా హైస్కూల్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి జానుడి సాహితీ సంస్థ డైరెక్టర్ నూకతోటి రవికుమార్ సంచాలకులుగా వ్యవహరించగా, వేమన పద్య సాహిత్యం మీద నిర్వహించిన సభకు స్కూలు ప్రిన్సిపాల్ బొంతు ఆనందరావు అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ వేమన మహాకవిని ఎలా గుర్తు పెట్టుకోవాలో ఆయనను లోకానికి పరిచయం చేసిన సిపి. బ్రౌన్‌ని కూడా అంతే గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఈ సభలో ప్రముఖ కవి ఎండ్లూరి సుధాకర్ గురించి ప్రముఖ కవి కత్తి కళ్యాణ్ ప్రసంగించాడు. గుర్రం జాషువా గురించి విశేషంగా పరిశోధన చేసిన గొప్పసాహిత్య పరిశోధకులు సుధాకర్ అన్నారు. వెయ్యి మందితో వేమన పద్యం కార్యక్రమంలో 100మంది విద్యార్థులు వేమన పద్యాలను ఆలాపించారు. సెయింట్ తెరిస్సా హైస్కూలు ఉపాధ్యాయులు జ్యోతి, పద్మలతతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు స్టడీ మెటీరియల్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : హసన్ ఫాతిమా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముస్లిం రచయితల సంఘం అధ్యక్షులు షేక్ మహబూబ్ జాన్ ఓక్రిడ్జ్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ అందజేశారు. రాబోయే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు బాగా చదివి ఉన్నత ర్యాంకులు సాధించాలని ట్రస్ట్ అధ్యక్షులు షేక్ మహబూబ్ జాన్ ఆకాంక్షించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ లక్ష్యాలను నిర్దేశించుకుని లక్ష్య సాధన కోసం కష్టపడి చదివి తల్లిదండ్రులకు, చదివే పాఠశాలకు పేరు తీసుకురావాలని అన్నారు. మరో ముఖ్యఅతిథి, ఓక్రిడ్జ్ స్కూల్ కరస్పాండెంట్ శివప్రసాద్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థిని అంబటి భవ్య శ్రీ చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. సంస్థ తరఫున భవ్యశ్రీని ప్రశంసాపత్రంతో సత్కరించారు. రిటైర్డ్ టీచర్ బ్రహ్మయ్య మాస్టర్ మహబూబ్ రచించిన నూతన సంవత్సర గీతాన్ని ఆలపించి సభికుల కరతాళధ్వనులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి షేక్ హుమయూన్ బాష, ఓక్రిడ్జ్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలో యాక్సిడెంట్ డే కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలపై శనివారం ఎస్సై డి రాజారావు ఆధ్వర్యంలో కొండేపి సీఐ శ్రీనివాసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్పీ మల్లిక గర్గ్ ఆదేశాల మేరకు నో యాక్సిడెంట్ డే నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో ఎక్కడ రోడ్డు ప్రమాదాలు జరగకూడదని లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. వాహనదారులు అందరూ హెల్మెట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ పరిమిత వేగంతో వాహనాలు నడిపితే ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. వాహన పత్రాలు హెల్మెట్ సక్రమంగా ఉన్న వాహన దారులకు పూలతో అభినందిస్తామని తెలియజేశారు. ఎవరైతే నిబంధనలను పాటించ కుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వారికి అపరాధ రుసుముతో పాటు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ శ్రీనివాసులు అన్నారు. రోడ్డుపైకి వచ్చి ప్రయాణం ప్రయాణం చేసేటప్పుడు కుటుంబ సభ్యులను గుర్తు తెచ్చుకోవాలని అతివేగంగా వాహనాలు నడపకూడదని ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని ట్రాఫిక్ రూల్స్ పాటించని అప్పుడే ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని తెలియజేశారు. అనంతరం వాహనదారులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడంతో పాటు రానున్న రోజుల్లో ప్రమాదాలు నివారించేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఎస్సై డి రాజారావు సిబ్బంది పాల్గొన్నారు.

రీ సర్వేకు భూ యజమానులు సహకరించాలి

విశాలాంధ్ర-జె.పంగులూరు: మండలంలోని అలవలపాడు, తూర్పుతక్కెళ్ళపాడు, చందలూరు గ్రామాలలో రీ సర్వే జరుగుతున్నట్లు ఆర్డీవో పి సరోజినీ తెలిపారు. శనివారం పంగులూరు మండల తహాశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, పలు రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని రీ సర్వే జరుగుతున్న గ్రామాల్లో భూ యజమానులు సహకరించాలని కోరారు. రికార్డుల ప్రకారం సర్వే జరుగుతుందని, రైతుల పొలం గట్లు తీసివేయకుండా సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ ఐ.పద్మావతి, ఆర్.ఐ రామకృష్ణ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు నగదు అందజేత

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని ఆదర్శ కళాశాల గ్రౌండ్స్‌లో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఈ నెల 13వ తేదీన ప్రారంభమైన టోర్నమెంట్ శనివారం ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఫైనల్స్ లో పట్టణానికి చెందిన డాక్టర్ ఆదాం టీం, దిలీప్ రాయల్ రైడర్స్ టీం లు తలపడగా, ఆదాం టీం మొదటి విజేతగా, రైడర్స్ టీం రెండవ విజేతగా నిలిచారు. గెలుపొందిన విజేతలకు గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, మొదటి విజేతకు రూ.50 వేలు, రెండవ విజేతకు రూ.30 వేలు రూపాయలు నగదును అందచేశారు. గెలుపొందిన విజేతలకు శుభాకాంక్షలు తెలియచేసి, క్రీడాకారులకు అందరికి అభినందనలు తెలియచేశారు. విజేతలకు మొదటి బహుమతి రూ. 50 వేల రూపాయలను ముత్తుముల యూత్ దామెర్ల ప్రవీణ్ యాదవ్, పాలుగుళ్ళ చిన్న శ్రీనివాస రెడ్డి, రెండవ బహుమతి రూ. 30 వేల రూపాయలను డాక్టర్ అదాం, ఆదాం, దామెర్ల పవన్, బంగారు వాసు యాదవ్‌లు అందచేశారు. టోర్నమెంట్ నిర్వాహకులు షేక్ పెద్ద మస్తాన్, పాలకొలను మహేశ్వరరెడ్డి, గర్రె సాయినాథ్, యల్లా అశోక్, మరియు టీడీపీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేషా వలి, బిల్లా రమేష్ యాదవ్, బోయిలపల్లి కిషోర్, మండ్ల శ్రీనివాసులు, ఉలాపు బాల చెన్నయ్య, బొజ్జా రంగనాథ్, చక్రీ యాదవ్, అల్లావలి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు, చీరల పంపిణీ

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని ఉల్లగల్లు పంచాయతీ పరిధిలో గల లక్ష్మీ నగర్ గ్రామానికి చెందిన యర్రేడ్ల సుబ్బారెడ్డి సుబ్బమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో పేదలకు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు యర్రేడ్ల అనంతారెడ్డి తెలిపారు. అందులో భాగంగా మండల కేంద్రంలో గల ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల 30 ఎస్ టి కుటుంబాలు చెందిన వారికి దుప్పట్లు చీరలు పంపిణీ చేసి వారిని ఆదుకోవడం జరుగుతుందన్నారు. పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. 20 సంవత్సరాలుగా ఉత్తరాఖండ్. దక్షిణాఖండం, రామేశ్వరం, కేరళ, తమిళనాడు, బద్రీనాథ్, శ్రీశైలం, బెంగళూరు, తెలంగాణ వంటి రాష్ట్రాలలో దుప్పట్లు చీరలు పంపిణీ చేశామన్నారు. రామేశ్వరం, శ్రీశైలం దేవాలయాలలో సేవా సంఘం తరఫున అన్నదాన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. యర్రేడ్ల సుబ్బరామిరెడ్డి (మనవడు) పేరు మీద ఆరోగ్య శిబిరాలు నిర్వహించి పేదలకు మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.

నిందితుల అరెస్ట్

విశాలాంధ్ర-చీరాల : మహిళను ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యక్తిపై దాడిచేసి అతని చావుకు కారణమైన ఇద్దరు వ్యక్తులను రెండో పట్టణ పోలీసులు అరెస్టుచేశారు. సంబంధించిన వివరాలను శనివారం సాయంత్రం రెండో పట్టణ స్టేషన్లో "ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ సోమశేఖర్ వెల్లడించారు. స్థానిక ఎన్టీఆర్ నగర్ కు చెందిన పిరామకృష్ణారెడ్డి(48), సాయికాలనీకి చెందిన వివాహితురాలు ఆర్ జ్యోతికి కొన్ని సంవత్సరాలుగా ఉన్న పరిచయంతో వీరు సహజీవనం చేస్తున్నారు. అయితే కొంతకాలంగా జ్యోతిపై అనుమానంతో రామకృష్ణారెడ్డి తరచుగా గొడవపడుతూ ఇబ్బంది పెడుతున్నాడు. దీంతో ఈ విషయాన్ని జ్యోతి తన అన్న బెంజిమన్కు చెప్పడంతో ఎలాగైనా సరే రామకృష్ణారెడ్డిని హతమార్చాలని వీరిద్దరూ ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. ఈ నెల ఐదవ తేదిన సుమారు 11 గంటలకు తన ఇంటికి రమ్మని జ్యోతి రామకృష్ణారెడ్డికి చెప్పడంతో అతను వచ్చాడు. అనంతరం జ్యోతి,బెంజిమన్ కలసి అతడిని ఇంటి సమీపంలో ఉన్న పొలాల్లోకి తీసుకెళ్లి కర్రలతో తీవ్రంగా దాడిచేశారు. రామకృష్ణారెడ్డి చనిపోయాడని అనుకుని అక్కడి నుంచి ఇద్దరూ పరారయ్యారు. అనంతరం క్షతగాత్రుడిని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం గుంటూరు ఆసుపత్రిలో చేర్పించగా అతను ఈ నెల 16వతేది రాత్రి మృతి చెందాడు. దీనిపై మృతుడి భార్య విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెండో పట్టణ పోలీసులు కేసు నమోదుచేశారు. దర్యాప్తులో భాగంగా శనివారం సాయంత్రం హత్య చేసిన జ్యోతి, బెంజిమన్లను, అరెస్టుచేసినట్లు సీఐ చెప్పారు. వీరి నుంచి హత్యకు ఉపయోగించిన కర్రలను స్వాధీనం చేసుకుని ఇద్దరినీ కోర్టులో హాజరుపరచనున్నట్లు సీఐ తెలిపారు. ఈ కేసును ఛేధించటంలో కృషిచేసిన సిఐ సోమశేఖర్, ఎస్సై పి సురేష్, కానిస్టేబుల్ సుబ్బారావు తదితర సిబ్బందిని ఎస్పీ వకుల్ జిందాల్, చీరాల డీఎస్పి పి శ్రీకాంత్ అభినందించారు.

పుణ్య క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పామూరు : శుభకృత నామ సంవత్సరం పుష్య మాసం హేమంత రుతువు ఉత్తరాయణం చొల్లంగి అమావాస్య సందర్భాన్ని పురస్కరించుకొని కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ వివిధ పుణ్యక్షేత్రాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నెల్లూరు జిల్లాలో నరవాడ గ్రామంలో వెలసి ఉన్న జగన్మాత శ్రీ శ్రీ శ్రీ వెంగమాంబ అమ్మవారిని ప్రకాశం జిల్లా మిట్టపాలెంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ నారాయణ స్వామి వారిని మాలకొండ శిఖరం పై వెలసి ఉన్న మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు దార పనేనిని స్వామివారి పట్టు వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదములు అందజేశారు. వారివెంట బొట్ల గూడూరు మాజీ సర్పంచ్ కందిమల్ల రాయుడు, దేవరపు నాగయ్య, సంధిరెడ్డి నారాయణ, రాయవరపు మల్లికార్జున చౌదరి, పోక నాయుడు బాబు, మల్లే రాహుల్ యాదవ్ ఉన్నారు.

డిప్యూటీ కలెక్టర్ ప్రేమ్ కుమార్‌కు సన్మానం

విశాలాంధ్ర-గిద్దలూరు : మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఏం. రాజా రమేష్ ప్రేమ్ కుమార్‌ను గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు శనివారం అభినందించి సన్మానించారు. ఇటీవల ఆయన పదోన్నతి పై తెలుగు గంగ ప్రాజెక్టుకు డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ కావడంతో ఎమ్మెల్యే అన్నా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.